# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి | ఆదివారం 09-02-2025 | సంపుటి : 06 | సంచిక : 270 | పేజీలు : 8 | వెల : రూ 1-00


## 10న చంద్రబాబు అధ్యక్షతన బ్యాంకర్ల సమావేశం

### విజన్ డాక్యుమెంట్ తదితర అంశాలపై చర్చ

అమరావతి,ఫిబ్రవరి8 ఏపీ ప్రజలకు ప్రభుత్వ పథకాలు, రుణాలు అందించి వారికి అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. దీనిలో భాగంగానే ఈ నెల 10వ తేదీన సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం జరుగనున్నది. 229, 230 వ బ్యాంకర్ల సమావేశాలను ఒకేసారి నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా గత ఏడాది అక్టోబరు 17 తేదీన ఎస్ఎల్ బీసీ సమావేశం జరిగింది. ఎల్లుండి జరగబోయే సమావేశంలో వికసిత్ ఆంధ్రప్రదేశ్ 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలు, పీ4 విధానం అమలు అంశాలపై ఎస్ఎల్ బీసీ చర్చించనున్నది.


ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్,B.A:L.L.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787







## 27 ఏళ్ల తర్వాత కమల వికాసం ఆప్ కు ఊహించని తీర్పు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8, (న్యూస్ పల్స్)గల్లీల్లో కాదు.. ఢిల్లీలో కింగ్ ఎవరో తేలిపోయింది. దేశ రాజధాని ఎవరి అడ్డానో డిసైడ్ అయింది. హస్తిన కాషాయదళం వశమైంది. 27 ఏళ్ల నిరీక్షణకు తెరపడింది. 1993లో గెలిచిందే ఆఖరు. ఆ తర్వాత అధికారం అందని ద్రాక్షే అయింది. మళ్లీ ఇన్నాళ్లకు హస్తినలో పగ్గాలు కాషాయదళం చేతికి వచ్చాయి. 2013లో మ్యాజిక్ ఫిగర్ కు దగ్గరగా వచ్చినా వర్కవుట్ కాలేదు. కానీ ఇప్పుడు మాత్రం విక్టరీ కొట్టింది. అధికారాన్ని మరోసారి నిలుపుకొనేందుకు ఆమ్ ఆద్మీ పార్టీ ఈసారి ఇచ్చిన హామీల డోస్ పని చేయకుండా పోయింది.ఢిల్లీలో 27 ఏళ్లుగా పవర్ లెస్‌గా ఉన్న కమలం పార్టీ ప్రచారం చివరి రోజు ఏకంగా 22 రోడ్ షోలు నిర్వహించింది. కేంద్రంలో మూడోసారి అధికారం చేపట్టినా ఢిల్లీ అసెంబ్లీలో ఎందుకు పట్టు సాధించలేకపోతున్నామన్న ఆలోచన బీజేపీలో కనిపించింది. అందుకే ఈసారి ఢిల్లీ పీఠం ఎక్కాల్సిందేనన్న కసి కాషాయదళంలో పెరిగింది. కేజ్రీవాల్ టార్గెట్‌గా ప్రధాని మోడీ దగ్గర్నుంచి కేంద్రమంత్రులు, ఎన్డీఏ పాలిత రాష్ట్రాల సీఎంల దాకా ప్రచారాన్ని హోరెత్తించారు. శీష్ మహల్ అంటే కేజ్రీవాల్ కట్టుకున్న అద్దాల మేడ సంగతి తేలుస్తామన్నారు. అన్నట్లుగానే కాషాయదళం కథ మార్చేసింది. ఢిల్లీలో పట్టు నిలుపుకొంది. కచ్చితంగా గెలవాల్సిన టైమ్‌లో సత్తా చాటింది.ఢిల్లీ ఎన్నికల్లో చక్రం తిప్పాలన్న ఆప్ పార్టీకి షాక్ తగిలింది. బీజేపీ చేతిలో దారుణంగా ఓడిపోయింది. అన్నా హజారే అడుగు సిద్ధాంతాలతో రాజకీయాల్లోకి వచ్చిన కేజ్రీవాల్‌కు పరాభవం తప్పలేదు. బీజేపీ అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ చేతిలో ఓడిపోయారు. ఆయనే కాదు ఆప్ కీలక నేతలు సిసోడియా, సౌరభ్ భరద్వాజ్‌లకు కూడా ఓటమి తప్పలేదు. ఏకచక్రాదిపత్యం ప్రదర్శించిన ఆప్ ఓటమికి కారణాలు చాలానే ఉన్నాయి.2020 ఎన్నికల్లో బీజేపీని సింగిల్ డిజిట్‌కు పరిమితం చేసిన కేజ్రీవాల్ పార్టీ ఇప్పుడు మాత్రం చేతులెత్తేసింది. కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలన్నట్లుగా ఆమ్ ఆద్మీ పార్టీ పతనానికి కూడా చాలా రీజన్స్ పని చేశాయి.1. ప్రభుత్వ వ్యతిరేకత2015 అలాగే 2020 ఎన్నికల్లో ఢిల్లీలో ఆప్ ఘన విజయాలు సాధించింది. తొలి రెండు టర్మ్ లలో హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ రంగాల్లో అద్భుతమైన పనితీరు చూపింది. కరెంట్ అలాగే వాటర్ బిల్ సబ్సిడీలు మొదట్లో ఓటర్లను బాగానే సంతోషపెట్టాయి. మరోవైపు లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించినా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు వచ్చే సరికి మాత్రం పట్టు సాధించడంలో ఇబ్బంది పడింది. కాలం గడుస్తున్నా కొద్దీ ఢిల్లీ ఎయిర్ క్వాలిటీ రోజురోజుకూ తగ్గడం, ఇచ్చిన హామీలు నెరవేరకపోవడం ఢిల్లీ ఓటర్లను పునరాలోచించుకునేలా చేశాయి. కేంద్రంలోని ఃఏఖ ప్రభుత్వం తమకు అడ్డంకులు సృష్టిస్తోందని ంంఖ చెబుతూ వచ్చింది. గత పదేళ్లలో ఇలాంటి ఆరోపణలను ఓటర్లు పట్టించుకోలేదు. బీజేపీ డబుల్ ఇంజిన్ హామీ ఆకర్షించడంతో ఈసారి హస్తిన ఓటర్లు కమలానికి పట్టం కట్టారు.

**2. శీష్ మహల్ :** ఎన్నికలకు ముందు నుంచే అరవింద్ కేజ్రీవాల్ పై బిజెపి వ్యూహాత్మకంగా ముప్పేట దాడి షురూ చేసింది. శీష్ మహల్ పై ఫోకస్ పెట్టింది. కేజ్రీవాల్ అధికారంలో ఉన్నప్పుడు రెనోవేషన్ చేసిన సీఎం నివాసాన్ని టార్గెట్ చేస్తూ జనంలోకి తీసుకెళ్లింది. రెనోవేషన్ పై కాగ్ నివేదిక కూడా ఇవ్వడం బీజేపీకి కలిసి వచ్చింది. సీఎం నివాసం పునరుద్ధరణ పని మొదలు పెట్టినప్పుడు ప్రాథమిక అంచనా 7.91 కోట్లుగా తేలగా, 2020లోపని అప్పగించినప్పుడు అది 8.62 కోట్లకు పెరిగింది. అయితే 2022లో ఆ అద్దాల మేడ పని పూర్తి చేసే సమయానికి,ఖర్చు33.66కోట్లకుపెరిగింది.దీనికి కౌంటర్ గా ఆప్ చేసిన వాదన జనం ముందు నిలబడలేకపోయింది. కామన్ మ్యాన్ పాలిటిక్స్ అంటూ రాజకీయాల్లోకి వచ్చి ఇలాంటి భవనం సీఎంకు ఎందుకన్న చర్చ జనంలో సాగేలా చేయడంలో బీజేపీ సక్సెస్ అయింది. అందుకే ఆమ్ ఆద్మీ ఓటమికి ఇది కూడా ముఖ్య కారణమైంది.


**3. లిక్కర్ పాలసీ :** ఢిల్లీలో రద్దైన లిక్కర్ పాలసీ చుట్టూ ఒక దశలో తీవ్రమైన ఆరోపణలు వచ్చాయి. సీఎంగా ఉన్న కేజ్రీవాల్, డిప్యూటీ సీఎం హోదాలో మనీష్ సిసోడియా సహా ఇతర ఆప్ నేతలు జైలుకు కూడా వెళ్లొచ్చారు. ఢిల్లీ కొత్త పాలసీలో భాగంగా లిక్కర్ బాటిళ్లపై ఒక బాటిల్ కొంటే మరొకటి ఫ్రీ ఆఫర్ తేవడాన్ని బీజేపీ తప్పుబట్టింది. కేజ్రీవాల్ ప్రభుత్వం ఢిల్లీని తాగుబోతుల సిటీగా మారుస్తోందని బిజెపి చేసిన ఆరోపణలు జనంలోకి బాగానే వెళ్లాయి. లిక్కర్ పాలసీలో ఎలాంటి అవినీతి జరగలేదని, ప్రతీకార రాజకీయాల కోసమే అరెస్ట్ చేశారని ఆప్ నేతలు సమర్థించుకు న్నారు. కానీ అవేవీ జనం ముందు నిలబడలేదు. పైగా కేజ్రీవాల్, సిసోడియా అరెస్టుతో ఢిల్లీలో ఆప్ సర్కార్ లో అలజడి పెరిగింది. అతిషీని సీఎం చేశారు. సరిగ్గా ఎన్నికలకు కేజ్రీవాల్ 5 నెలలు తీహార్ జైలులో ఉన్నారు. అటు సిసోడియా అయితే ఏకంగా ఏడాదిన్నర జైలు జీవితం గడిపారు. దీంతో 2020లో ఆప్ ఇచ్చిన హామీలు అటకెక్కాయి. కోర్టులు కేసులు, చిక్కుల్లో పడడంతో రాజకీయంగా ముందడుగు వేయలేకపోయారు.

## ఢిల్లీ అభివృద్ధిని పరుగులు తీయిస్తా: మోదీ




న్యూఢిల్లీ: దశాబ్దం పాటు పాలన సాగించిన "ఆప్" ప్రభుత్వానికి ఉద్వాసన పలికి ఢిల్లీ ఓటర్లు బీజేపీకి పట్టం కట్టారు. 70 సీట్లలో బీజేపీ 48 సీట్లలో ఘనవిజయం సాధించడంతో పార్టీ ప్రధాన కార్యాలయంలో శనవారం సాయంత్రం విజయోత్సవం నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి పెద్దఎత్తున కార్యకర్తలు, నాయకులు స్వాగతం పలికారు. పార్టీ కార్యకర్తలు జెండాలు ఊపుతూ, నినాదాలు హోరెత్తింది. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఇతర సీనియర్ నేతలు ఈ విజయోత్సవంలో పాల్గొన్నారు.ప్రధానమంత్రి "యమునా మాయి కీ జై" అనే నినాదంతో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఆప్‌దా ప్రభుత్వం నుంచి విముక్తులై బీజేపీ పాలనా శకం ప్రారంభం కానుండటంతో ఢిల్లీ ప్రజలు ఎంతో ఉపశమనంతో, ఉల్లాసంగా ఉన్నారని అన్నారు. "21వ శతాబ్దంలో సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని ఢిల్లీ వాసులందరికీ లేఖ రాశాను. ఈరోజు ఢిల్లీ ప్రజలంతా నాపై విశ్వాసం ఉంచినందుకు శిరస్సు వంచి అభివాదం చేస్తున్నాను. ప్రజలంతా ఎంతో ప్రేమతో ఆశీర్వదించారు. ఇందుకు ప్రతిగా ఢిల్లీ శ్రీఘ్ర అభివృద్ధికి పాటుపడతానని హామీ ఇస్తున్నాను" అని మోదీ అన్నారు.

## అబద్ధాలు, మోసాలతో కాలయాపన చేస్తున్నారు: అంబటి




అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అబద్ధాలకు అంతులేకుండా పోయిందని వైసిపి మాజీ మంత్రి అంబటి రాంబాబు తెలిపారు. కూటమి సర్కార్ పై మంత్రి రాంబాబు మండిపడ్డారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడారు. అబద్ధాలు, మోసాలతో కాలయాపన చేస్తున్నారని ఆరోపణలు చేశారు. జగన్ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కారు కూతలు కూస్తున్నారని, 9 నెలల్లో చంద్రబాబు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని విమర్శలు గుప్పించారు. ఇప్పుడు ఎవరి కాలర్ పట్టుకోవాలి, ఎవరి మెడ పట్టుకోవాలని ప్రశ్నిస్తున్నారు. ఉద్యోగులకు 1వ తేదీనే జీతాలు పడుతున్నాయా? ఉద్యోగాలు ఇస్తామని చెప్పి? ఉన్న ఉద్యోగాలను పీకేస్తున్నారని బాధను వ్యక్తం చేశారు. పవన్ నిజంగా సిక్ అయ్యాడా??షూటింగ్ లో ఉన్నాడా? అని అంబటి రాంబాబు కూటమి సర్కార్ ను దుయ్యబట్టారు.

## డబుల్ ఇంజిన్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యం: పవన్ కల్యాణ్



అమరావతి: ఢిల్లీ ఫలితాలు ప్రధాని నరేంద్ర మోడీపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తెలిపారు. మోడీ లక్ష్యాలను అందుకోవడంలో ఢిల్లీ పాత్ర కీలకమని ప్రశంసించారు. డిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి ఘన విజయం సాధించడంతో జనసేన అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి విజయం శుభపరిణామం అని కొనియాడారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ద్వారానే అభివృద్ధి సాధ్యమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. బిజెపి హామీలను ప్రజలు నమ్మారని, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి 33 స్థానాల్లో గెలుపొందగా 14 సీట్లలో ఆధిక్యంలో ఉంది. ఆప్ 18 నియోజకవర్గాలలో విజయం సాధించగా ఐదు స్థానాలలో ఆధిక్యంలో ఉంది.

## ఢిల్లీ ఎన్నికల ఫలితాల్లో అదే జరిగింది: సీఎం చంద్రబాబు..




అమరావతి: ఢిల్లీ ఎన్నికల్లో 27 ఏళ్ల తర్వాత బీజేపీ విజయం చరిత్రాత్మకమని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పీపుల్స్ ఫస్ట్ అనే నినాదం అక్కడి ఎన్నికల్లో వర్కౌట్ అయ్యిందని, ఆ నినాదమే బీజేపీని గెలిపించిందని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రధాని మోదీపై నమ్మకంతోనే దేశ రాజధానిలో బీజేపీ గెలిచిందని చంద్రబాబు తెలిపారు. ఢిల్లీలో వాయు కాలుష్యం పెద్ద సమస్యగా మారిందని, ఢిల్లీ నుంచి చాలామంది ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. సంపద సృష్టిస్తేనే ఆదాయం పెరుగుతుందని, మౌలికవసతులు వస్తాయని అన్నారు. సుపరిపాలన ఇస్తే మంచి రాజకీయాలకు నాంది పలుకుతుందని చెప్పారు. 1991 తర్వాత దేశంలో ఆర్థిక సంస్కరణలు వచ్చాయని, వాటిని తెలుగుబిడ్డ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తీసుకొచ్చారని పేర్కొ?న్నారు. 1995-2024 మధ్య మన తలసరి ఆదాయం 9 రెట్లు పెరిగినట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు.తెలుగు రాష్ట్రాల్లో 3 వేల డాలర్ల తలసరి ఆదాయం ఉందని, బిహార్‌లో అది ఇంకా 750 డాలర్లుగానే ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. టెక్నాలజీ సాయంతో మనం ముందుకెళ్లామని, మనకు ఐటీ, మౌలిక వసతులు గేమ్‌ఛేంజర్‌గా మారాయని సీఎం చెప్పుకొచ్చారు. సరైన సమయంలో సరైన నాయకత్వం చాలా కీలకమైన విషయమని, భారత్‌కు సరైన సమయంలో వచ్చిన సరైన నాయకుడు మోదీ అని చంద్రబాబు కొనియాడారు. స్థిరమైన పాలన, పాలసీలు, గ్రోత్.. గుజరాత్ అభివృద్ధికి కారణం అయ్యాయని, కొందరు నేతలు సంక్షేమం పేరుతో అవినీతికి పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు.అలాంటి నేతల కారణంగా రాజకీయాల్లో కాలుష్యం పెరుగుతోందని చంద్రబాబు మండిపడ్డారు. ఆప్ పాలనలో ఢిల్లీలో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయి ందని, కొన్ని విధానాలతో అత్యంత కాలుష్య నగరంగా ఢిల్లీ మారిందని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీ పరిశుభ్రతను ఆప్ ప్రభుత్వం పట్టించుకోలేదని, లిక్కర్ స్కామ్‌లో చిక్కుకున్న ఎవ్వరూ బాగుపడలేదని అన్నారు. ఏపీ, ఢిల్లీలో ప్రజల ఆకాంక్షలను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, ఓటేసిన పాపానికి ప్రజల భవిష్యత్‌ను కాటేశారని ముఖ్యమంత్రి ధ్వజమెత్తా రు. సంపద సృష్టించలేని, ప్రభుత్వానికి ఆదాయం పెంచలేని నేతలు ఎందుకంటూ చంద్రబాబు ప్రశ్నించారు. ఏపీలో జగన్ రుషికొండ ప్యాలెస్ కడితే.. ఢిల్లీలో కేజ్రీవాల్ శీష్‌మహల్ కట్టారని మండిపడ్డారు.

## ఏపీ ప్రభుత్వం మరో నిర్ణయం

### మహానాడు రోడ్డు పేరును యథాయథంగా కొనసాగించాలని నిర్ణయం

అమరావతి,ఫిబ్రవరి8(:మహానాడు రోడ్డు పేరును యథాతథంగా ఉంచాలంటూ ఏపీప్రభుత్వం ఉత్తర్వులుజారీచేసింది.వైసీపీ ప్రభుత్వ హయాంలో దేవినేని అవినాష్ ప్రోద్బలంతో మహానాడు రోడ్డు పేరును దేవినేని రాజశేఖర్ రెడ్డి పేరుగా మార్చారు. మహానాడు పేరు కొనసాగించా లంటూ స్థానికుల నుంచి పెద్దఎత్తులో విజ్ఞప్తులు ప్రభుత్వానికి వచ్చాయి. స్థానికుల విజ్ఞప్తితో పాటురోడ్డుచరిత్రనువివరిస్తూమున్సిపల్ కమిషనర్‌కు విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు లేఖ రాశారు. ఈ లేఖపై స్పందించి రికార్డును పరిశీలించి, సమగ్ర నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి మున్సిపల్ కమిషనర్ నివేదించారు. కౌన్సిల్ తీర్మానం వివాదాస్పదంగా ఉండటంతో రద్దు చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## ఢిల్లీలో మరోసారి హస్తం పార్టీకి తీవ్ర పరాభవం..

### మూడోవసారి తుడిచిపెట్టుకుపోయిన కాంగ్రెస్!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8,ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగిరింది. 12 ఏళ్లుగా ఢిల్లీని పాలించిన ఆప్.. ప్రతిపక్ష పాత్రకు పరిమితమైంది. ఎటొచ్చి ఈ ఎన్నికలు మరోసారి కాంగ్రెస్‌కు తీవ్ర నిరాశను మిగిల్చాయి. ఢిల్లీ ఎన్నికల్లో ప్రధాన పోటీ ఆప్, బీజేపీ మధ్యే ఉంటుందని మొదటి నుంచి అంతా భావించారు. అయితే ఒకప్పుడు ఢిల్లీ ఎన్నికల్లో వరుస విజయాలు సాధించిన కాంగ్రెస్.. ఈసారి ఏమైనా ఊహించని ఫలితాలు సాధిస్తుందేమో అని ఆ పార్టీ నేతలు, శ్రేణులు ఆశపడ్డాయి. కానీ అలా ఆశించిన వారికి మరోసారి నిరాశ తప్పలేదు.పూర్వ వైభవాన్ని చాటుకునే పరిస్థితులు లేకున్నా, కనీస 10 స్థానాలనైనా గెలుచుకునేలా చివరి దశ ప్రచారాన్ని ముమ్మరం చేసింది. పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, మల్లికార్జున ఖర్గేలు విస్తృత ప్రచారం నిర్వహించారు. కానీ గతంతో పోల్చితే కొద్దిగా ఓట్ల శాతం పెరగడం మినహా ఆ పార్టీకి సంతృప్తినిచ్చిన అంశం ఇంకొకటి లేదనే చెప్పాలి.1998 నుంచి 2013 వరకు వరుసగా 15 ఏళ్లపాటు ఢిల్లీని కాంగ్రెస్ పాలించింది. అందుకే ప్రస్తుత ఎన్నికల్లో కనీస ఖాతా తెరవాలని గట్టి పట్టుదలగా వ్యవహరించింది. 2008లో 48శాతం ఓట్లతో 43 సీట్లు సాధించుకున్న కాంగ్రెస్ పార్టీ 2013లో 24.70 శాతం సీట్లతో 7 సీట్లకు పరిమితమైంది. తర్వాత 2015 ఎన్నికల్లో 9.7 శాతం, 2020లో 4.3 శాతం ఓట్లు రాగా ఒక్క సీటునూ మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో ఢిల్లీలో కాంగ్రెస్‌కు 18శాతం ఓట్లు వచ్చాయి. ఈసారి దాన్ని కాస్త పెంచుకున్నా 5 నుంచి 10 స్థానాలు గెలువచ్చని లెక్కలు వేసుకుంది. అయితే ఆప్‌తో పొత్తు లేకపోవడం, ప్రధాన పోటీ మొత్తంగా బీజేపీ, ఆప్‌ల మధ్యే కొనసాగ౼తుండ౼టంతో కాంగ్రెస్‌ను పట్టించుకునే వారే కరువయ్యారు.


# సంపాదకీయం

ఆదివారం 09-02-2025

## ప్రపంచాన్ని కుదిపేస్తున్న డీప్ సీక్

డీప్ సీక్ మార్కెట్ లోకి రావడంతోనే సంచలనం రేపింది. వస్తూనే అమెరికా స్టాక్ మార్కెట్ ను గడగడలాడించింది. దీంతో యూఎస్ టెక్ స్టాక్ లను భారీగా అమ్ముకోవాల్సి వచ్చింది. డీప్ సీక్ దెబ్బకు ఎన్విడియా, ఒరాకిల్ తో సహా అనేక మంది బిలియనీర్లు భారీ నష్టాల భారిన పడ్డారు. ఒక రకంగా చెప్పాలంటే చైనా కు చెందిన డీప్ సీక్ ఏఐని చూసి అమెరికా కూడా భయపడింది. చైనాకు చెందిన లియాంగ్ వెన్ ఫెంగ్ అనే వ్యాపారవేత్త ఏఐ కంపెనీ డీప్ సీక్ ఏర్పాటు చేశారు. చైనా తక్కువ ఖర్చుతో డీప్ సీక్ ఏఐని తయారు చేసి ఉచితంగా అందించింది. దీంతో ప్రపంచంలోని టాప్ టెక్ కంపెనీల స్టాక్ పతనమయ్యాయి. ఇంతటి సంచలనం రేపిన డీప్ సీక్ ఏఐ వాడకాన్ని పలు దేశాలు నిషేధించాయి. చైనా తీసుకువచ్చిన డీప్ సీక్ ఏఐ ప్రపంచ వ్యాప్తంగా ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ పరిశ్రమను కుదిపేసింది. చాట్ జీటీపీకి ప్రధాన ప్రత్యామ్నాయంగా తెరపైకి వచ్చింది. కానీ కొద్ది రోజుల్లోనే ఈ చైనీస్ స్టార్టప్ అనేక నియంత్రణ సంస్థల నుంచి వ్యతిరేకతను ఎదుర్కొంది. మన దేశంలో ఆర్థిక మంత్రిత్వ శాఖ తన ఉద్యోగులను డీప్ సీక్ వాడవద్దని హెచ్చరించింది. దీని వల్ల సమాచార గోప్యతకు ప్రమాదం ఏర్పడవచ్చని హెచ్చరించింది. ఈ టూల్ వినియోగించడం వల్ల డేటా లీక్ అవుతుందని భావిస్తోంది. మనతో మరికొన్ని దేశాలు కూడా డీప్ సీక్ ఏఐని నిషేధిస్తూ చర్యలు తీసుకున్నాయి. దానిపై పూర్తిస్థాయిలో లేదా ప్రభుత్వ వినియోగ నిషేధం ఉన్న దేశాలు వివరాలు ఇలా ఉన్నాయి.అమెరికాకు ధీటుగా చైనాను నిలిపేందుకే కొత్త చాట్ బాట్ రూపొందించినట్టు చెప్పాడు. డీప్ సీక్ ఉత్పాదక ఏఐ మోడల్ రిలీజ్ వల్ల అమెరికాలోని టెక్ స్టాక్ లలో భారీ అమ్మకాలు జరిగాయి. ప్రముఖ చిప్ కంపెనీ అయిన ఎన్విడియా దాదాపు 600 బిలియన్లు నష్టపోయింది. ఒరాకిల్ చైరమ్ లారీ ఎల్లిసన్ కు 27.6 డాలర్లు, ఎన్విడియా సీఈవో జెన్సన్ హువాంగ్ కు 20.8 బిలియన్ డాలర్ల నష్టం కలిగిందిఇప్పటికే చైనా ఏఐపై అనేక విమర్శలు వచ్చాయి. దాని వల్ల దేశ భద్రతకు ప్రమాదం కలుగుతుందంటూ పలు దేశాలు నిషేధం విధించాయి. ఇప్పుడు మరో కొత్త విషయం ప్రపంచాన్ని షాక్ కు గురి చేస్తోంది. డీప్ సీక్ ఏఐని వాడుకుని హ్యాకర్లు అనేక దారుణాలకు పాల్పడే అవకాశం ఉందని చెబుతున్నారు. తాజా చెక్ పాయింట్ నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించారు. డీప్ సీక్ తన కొత్త ఆర్ఐ ఏఐ మోడల్ ను ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేసింది. దీన్ని అనేక మంది యూజర్లు ఇన్ స్టాల్ చేసుకున్నారు. డీప్ సీక్ ఏఐ సేవలను ప్రశంసించారు. ఇదే సమయంలో హ్యాకర్ల కన్ను డీప్ సీక్ ఏఐపై పడింది. వారు దాని సేవలను పూర్తిగా దుర్వినియోగం చేసే అవకాశం ఉందని సమాచారం. ఎందుకంటే హ్యాకర్ కమ్యూనిటీ ప్రస్తుతం డీప్ సీక్, క్వెన్ ద్వారా హానికరమైన కంటెంట్ ను డెవలప్ చేయడానికి ఏఐ సాధనాలను ఉపయోగిస్తున్నారు.ఏఐ టెక్నాలజీ కారణంగా అన్ని రంగాలలో పనులు మరింత సులభమయ్యాయి. ఏ సమస్యకైనా చిటికెలో పరిష్కారం చూపుతున్నాయి. దీనితో అనేక కంపెనీలు ఏఐ సేవలపై ఆధారపడుతున్నాయి. మనుషులకంటే వేగంగా, తప్పులు లేకుండా సమస్యలను పరిష్కరించడం దీని ప్రత్యేకత. అయితే కొత్త ఏఐ మోడళ్లపై అప్రమత్తంగా ఉండాలని భద్రతా నిపుణులు చెబుతున్నారు. చెక్ పాయింట్ సాఫ్ట్ వేర్ టెక్నాలజీస్ లిమిటెడ్ విడుదల చేసే వార్షిక నివేదికను చెక్ పాయింట్ నివేదిక అంటారు. సైబర్ సెక్యూరిటీకి సంబంధించిన అనేక విషయాలను దీనిలో ఉంటాయి. డీప్సీక్ ఏఐ మోడల్ని డీప్సీక్ ఆర్1 అని పిలుస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటిటేటివ్ ఫైనాన్స్లో స్పెషలైజేషన్ చేసిన ఇంజినీర్, ఎంటర్ప్రెన్యూర్ లియాంగ్ వెన్ఫెంగ్ 2023లో ఈ డీప్సీక్ని స్థాపించారు. డీప్సీక్ సృష్టించడానికి ముందు, ఆయన ఆర్థిక డేటాను విశ్లేషించడానికి ఏఐని ఉపయోగించే హెడ్జ్ ఫండ్కు నాయకత్వం వహించారు.ఇప్పుడు లియాంగ్ బృందంలో అగ్రశ్రేణి చైనా విశ్వవిద్యాలయాలకు చెందిన గ్రాడ్యుయేట్లు ఉన్నారు. ఈ కంపెనీ ఓపెన్సోర్స్ ఏఐ మోడల్స్ని డెవలప్ చేసింది. వాటిని ప్రపంచవ్యాప్తంగా ఉన్న డెవలపర్స్కి ఇచ్చింది. వారు తమ టెక్నాలజీని మెరుగుపరుచుకునేందుకు డీప్సీక్ ఆర్ని వాడుకుంటున్నారు.డీప్సీక్ సంచలనంగా మారడంతో దానిని ఇప్పుడు ఓపెన్ఏఐకి చెందిన చాట్జీపీటీతో పాటు ఇతర ఏఐ మోడల్స్తో పోల్చుతున్నారు. ప్రాంప్ట్కి సమాధానం ఇచ్చే ముందు రీజనింగ్ కూడా ఇస్తుండటం.. ఇతర మోడల్స్కి డీప్సీక్ ఆర్1కి మధ్య ఉన్న ప్రధాన వ్యత్యాసం. సక్సెస్ఫుల్ ఓపెన్ఏఐ టెక్నాలజీతో ఇది సమానంగా పనిచేస్తుందని సంస్థ చెబుతోంది.ఇక్కడ అసలు విషయం ఏంటంటే.. మోస్ట్ సక్సెస్ఫుల్ ఏఐ మోడల్స్ని రన్ చేసేందుకు సంస్థలు బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తుంటే, వాటిల్లో సగం కూడా ఖర్చు చేయకుండానే ఏఐ మోడల్ని తీసుకొచ్చింది డీప్సీక్.అంతేకాదు, ప్రత్యర్థి మోడల్స్తో పోల్చితే తన ఆర్ఐ.. మాథ్స్, జీకే, క్వశ్చన్ అండ్ ఆన్సర్ పర్ఫార్మెన్స్లో చాలా బెటర్ అని డీప్సీక్ చెబుతోంది.ప్రపంచ వ్యాప్తంగా సైబర్ దాడులలో 44 శాతం పెరుగుదల నమోదైందని తాజా నివేదికలో తెలిసింది.పంచంలోనే డీప్ సీక్ ఏఐని నిషేధించిన మొదటి దేశం ఇటలీ.

## అప్పుడిలా.. ఇప్పుడిలా.. ఐదేళ్లలో ఎంత మార్పు..?




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8,బీజేపీ 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చింది. అప్పట్నుంచి అప్రతిహతంగా విజయాలు సాధిస్తూ దూసుకుపోతోంది. కొత్త ప్రాంతాలకు విస్తరిస్తూ అధికార పీఠాలను కైవసం చేసుకుంటోంది. ఈశాన్య రాష్ట్రాలతో పాటు దక్షిణాదిన కూడా విజయాలు సాధిస్తోంది. అయితే దేశ రాజధాని ఢిల్లీ పీఠం మాత్రం బీజేపీ (ఃఏఖ)కి అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. ఎన్ని ప్రయత్నాలు చేసినా ఢిల్లీ వాసులు మాత్రం కేజ్రీవాల్నే నమ్మారు. దాదాపు 26 ఏళ్లుగా బీజేపీకి ఢిల్లీ పీఠం దూరంగానే ఉండిపోయింది గత ఎన్నికలు జరిగిన 2020లో కూడా బీజేపీ పెద్దలు చాలా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఢిల్లీని కైవసం చేసుకోవాలని ప్రయత్నాలు చేశారు. అయితే ఆ సమయంలో ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీలో స్పష్టమైన విజయం సాధించి అధికారాన్ని నిలుపుకుంది. 2020లో జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పార్టీకి ఏకంగా 62 స్థానాలు లభించాయి. బీజేపీ మాత్రం కేవలం 8 స్థానాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అయితే ఐదేళ్లు తిరిగే సరికి పరిస్థితి మారిపోయింది. మద్యం కేసులో కేజ్రివాల్, అతడి పార్టీ నేతలు ఇరుక్కోవడం, ఢిల్లీ కాలుష్యం, యమునా నదిని క్లీన్ చేసే విషయంలో మాట నిలబెట్టుకోలేకపోవడం ఆప్ పాలిట శాపాలుగా మారాయి.పార్టీలోని కీలక నేతల మధ్య సమన్వయం లేకపోవడం, పార్టీలో లుకలుకలు, సీఎం కేజ్రివాల్, డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా అరెస్ట్ కావడం పార్టీని కోలుకోలేని దెబ్బ తీశాయి. దీంతో పరిస్థితి బీజేపీకి అనుకూలంగా మారింది. బీజేపీ పెద్దలు ఢిల్లీ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రచారం నిర్వహించారు. అనుకున్నట్టుగా అద్భుత విజయం సాధించారు. గత ఎన్నికల్లో 62 స్థానాలు సాధించిన ఆప్ తాజా ఎన్నికల్లో 23 స్థానాలకు పరిమితం కావాల్సి వచ్చింది. ఆ ఎన్నికల్లో కేవలం 8 సీట్లు మాత్రమే సాధించిన బీజేపీ తాజా ఎన్నికల్లో 47 స్థానాలకు ఎగబాకింది. కాంగ్రెస్ ఎప్పటిలాగానే ఒక్క సీటూ గెలవకుండా ఉండిపోయింది.

## అరవింద్ కేజ్రీవాల్ ఓటమి.. ఢిల్లీ ఎన్నికల్లో సంచలనం



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8,(న్యూస్ పల్స్) ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో సంచలనాలు చోటు చేసుకుంటున్నాయి. ఆమ్ ఆద్మీ పార్టీ నేషనల్ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఓటమి పాలయ్యారు. న్యూఢిల్లీ నియోజకవర్గంలో పోటీ చేసిన అరవింద్ కేజ్రీవాల్.. బీజేపీ అభ్యర్థి పర్వేష్ వర్మ చేతిలో పరాజయం పాలయ్యారు. 3182 ఓట్ల తేడాతో కేజ్రీవాల్ను పర్వేష్ వర్మ ఓడించారు. మరోవైపు.. ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, మాజీ మంత్రి సత్యేందర్ జైన్ కూడా ఓటమి చెందారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో భాగంగా అరెస్ట్ అయి జైలుకు వెళ్లిన ఈ ముగ్గురు నేతలు ఓటమి పాలు కావడం.. ఆ పార్టీని కోలుకోలేని దెబ్బకొట్టినట్లయింది. ఈ ముగ్గురు నేతలు ఎన్నికల కౌంటింగ్ ప్రారంభం నుంచి ఓసారి ఆధిక్యంలోకి.. మరోసారి వెనుకంజలోకి వెళ్లడం గమనార్హం.మరోవైపు.. జంగ్పురా నియోజకవర్గం నుంచి పోటీ చేసిన మనీష్ సిసోడియా కూడా ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్నారు. బీజేపీ అభ్యర్థి తర్వీందర్ సింగ్ మార్వా చేతిలో మనీష్ సిసోడియా ఓడిపోయారు. ఇక షాకూర్ బస్తీ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన మరో మాజీ మంత్రి సత్యేందర్ జైన్ కూడా ఘోర ఓటమిని చవి చూశారు. దాదాపు 20 వేల ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి కర్నైల్ సింగ్ చేతిలో సత్యేందర్ జైన్ పరాభవం పాలయ్యారు.ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ను ఓడించిన పర్వేష్ వర్మ.. బీజేపీ ముఖ్యమంత్రి రేసులో ఉండటం గమనార్హం. ఢిల్లీలో బీజేపీ గెలుపు ఖరారు కావడంతో.. అరవింద్ కేజ్రీవాల్ను ఓడించిన పర్వేష్ వర్మకు సీఎం సీటు దక్కే అవకాశాలు ఉన్నాయని బీజేపీ వర్గాల్లో తెగ చర్చ జరుగుతోంది. ఢిల్లీలో ఆమ్ఆద్మీపై బీజేపీ దూకుడుగా ప్రచారం చేసింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విపక్షాల అనైక్యత కూడా బీజేపీకి కలిసివచ్చింది. ఇండియా కూటమి ఓట్ల చీలికతో బీజేపీ లాభపడింది. ఆమ్ఆద్మీకి, కాంగ్రెస్కి కలిపి 50శాతం వరకు ఓట్ షేరింగ్ వచ్చాయి. కానీ విడివిడిగా పోటీపడటంతో ఆమ్ఆద్మీ ఓడిపోయింది. బీజేపీ కంటే ఇండియా కూటమికి ఎక్కువ ఓట్లు వచ్చినా విడిగా పోటీచేయడం వల్ల ఫలితం మారింది. ఈ నేపథ్యంలోనే బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో పర్వేష్ వర్మ భేటీ కావడం ఇప్పుడు ఢిల్లీ రాజకీయాల్లో కీలక పరిణామంగా మారింది. దీంతో ఢిల్లీ సీఎం ఆయనే అనే ఊహాగానాలకు బలం చేకూరింది.

ఒమర్ అబ్దుల్లా ట్వీట్

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రారంభ ట్రెండ్స్లో, భారతీయ జనతా పార్టీ మెజారిటీ సాధిస్తున్నట్లు కనిపిస్తోంది. అదే సమయంలో, ఆమ్ ఆద్మీ పార్టీ బీజేపీ నుంచి గట్టి పోటీని ఎదుర్కొంటోంది.బీజేపీ 43 స్థానాల్లో, ఆప్ 26 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నాయి. కాంగ్రెస్ ఒక స్థానంలో ఆధిక్యంలో ఉంది. ఢిల్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి 36 సీట్లు అవసరం. ఈ నేపథ్యంలో ఢిల్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు కావల్సిన మేజిక్ ఫిగర్ను బీజేపీ దాటేసినట్లు కనిపిస్తుంది. అయితే తుది ఫలితాల ఏ విధంగా ఉంటాయన్నదీ ఆసక్తికరంగా మారింది.

## ఢిల్లీలో బీజేపీ ఘన విజయం పట్ల గంగాధరలో బీజేపీ నాయకుల హర్షాతిరేకాలు

చొప్పదండి, ఫిబ్రవరి 8, (న్యూస్ పల్స్)ఢిల్లీలో బీజేపీ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా, కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధురా నగర్ చౌరస్తాలో మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ, "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై నమ్మకంతో ఢిల్లీ ప్రజలు బీజేపీకి అపూర్వ విజయాన్ని అందించారు. ఢిల్లీ అభివృద్ధి కోసం ప్రజలు బీజేపీకి మద్దతు తెలిపారు" అని పేర్కొన్నారు.అలాగే, "ఆమ్ ఆద్మీ పార్టీ లిక్కర్ స్కాంలో ఇరుక్కొని పరిపాలనను పూర్తిగా అవినీతిమయం చేసిందని తెలిపారు.దాంతో, ఢిల్లీ ప్రజలు ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారు. ఇండియా కూటమి పేరుతో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తామని చెప్పినా, ఢిల్లీలో ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. ఇది కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు క్షీణిస్తుందనడానికి మరో ఉదాహరణ" అని ఆయన వ్యాఖ్యానించారు.రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీ జెండా ఎగరడం ఖాయం. ఢిల్లీలో సాధించిన ఘన విజయాన్ని మాదిరిగానే రాబోయే తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో, అలాగే కరీంనగర్ పట్టభద్రుల మరియు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా బీజేపీ అభ్యర్థులు విజయం సాధిస్తారని" మండల అధ్యక్షులు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి దళిత మోర్చా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ సాగర్, సదాల భాస్కర్,శ్రీపతి రాజేంద్రప్రసాద్,రేండ్ల శ్రీనివాస్,ఆళ్ల విజయేందర్ రెడ్డి, తాళ్ల రాజశేఖర్,ఆకుల మనోహర్ దయ్యాల ప్రణయ్,మల్యాల పోచయ్య,రాజు,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలపై బీజేపీ మేదోమథనం

హైదరాబాద్ ఫిబ్రవరి 8, (న్యూస్ పల్స్)తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ వ్యూహరచనలో నిమగ్నమైంది. ఈ సందర్భంగా హైదరాబాద్లోని గోల్కొండ హోటల్లో కేంద్ర మంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి అధ్యక్షతన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, అభ్యర్థులు, కీలక నేతలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్,, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ, , బిజెపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పార్టీ ఎన్నికల అభ్యర్థులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు, వరంగల్, ఖమ్మం, నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఎన్నికల వ్యూహ రచన రూపొందించేలా ప్రచార కార్యాచరణపై సమగ్రంగా చర్చించారు. పార్టీ ప్రణాళికలు, భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల పక్షాన ఎండగడుతూ, కాంగ్రెస్ సర్కారు మోసాలను ప్రజలకు వివరించేలా ప్రచారాన్ని ఉధృతం చేయడంపై ప్రధానంగా దృష్టి సారించారు.బీజేపీ పదాధికారుల సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గారు పార్టీ నేతలకు కీలక సూచనలు చేశారు. అదేవిధంగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై హర్షం వ్యక్తం చేశారు. దేశ రాజధాని ఢిల్లీ ఎన్నికల ఫలితాలు చూస్తున్నాం. ఎవరు ఊహించని విధంగా భారతీయ జనతా పార్టీకి సానుకూలంగా ఉన్నాయి. ఢిల్లీలో డబుల్ ఇంజిన్ సర్కారు ఏర్పడుతుంది. బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ తరపున, ప్రజలందరి తరపున ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి, బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా కి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. రానున్న రోజుల్లో కర్ణాటక, తెలంగాణలో స్వతంత్రంగా అధికారంలోకి వస్తాం. కేరళ, తమిళనాడులో కూడా బిజెపి బలం పెరిగింది. అదే దిశగా కృషి చేసి తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలు గెలవాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులకు, యువతకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదు. కాంగ్రెస్ పార్టీ ఉద్యోగుల పట్ల వివక్షతో వ్యవహరిస్తోంది. నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులు, పట్టభద్రులు, మేధావులు, నిరుద్యోగులు, విద్యార్థులు ప్రతిఒక్కరూ చైతన్యంగా ఆలోచించి ప్రజల పక్షాన నిలుస్తున్న భారతీయ జనతా పార్టీ ప్రకటించిన ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించి ఆశీర్వదించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరారు. ఈ భేటీ అనంతరం బీజేపీ పదాధికారుల సమావేశం కూడా జరిగింది. ఇందులో ప్రచార వ్యూహాలు, తదితర అంశాలపై చర్చించారు. పార్టీ నేతలు బీజేపీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ బ్యాగులు పంపిణీ

సికింద్రాబాద్,విర్ధస ఫౌండేషన్ అధ్వర్యంలో బేగంపేట్ లోని పాటిగడ్డ ప్రభుత్వ పాఠశాల లో అమీర్పేట డివిజన్ కార్పొరేటర్ కేతినేని సరళ గారి సహకారముతో 500 విద్యార్థులకి స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడం జెరిగింది ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ సిహెచ్ ప్రభాకర్ డివిజన్ అధ్యక్షులు ఎం.మహేష్ కుమార్ ,టి.వెంకటేష్ యాదవ్,లోహిత్ తదితరులు పాల్గొనడం జెరిగింది

## పక్కా ప్లాన్... మధ్య తరగతి ప్రజలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8, (న్యూస్ పల్స్) మూడు పర్యాయాలు దేశంలో అధికారాన్ని దక్కించుకున్నా? దేశ రాజధాని ఢిల్లీలో మాత్రం జెండా ఎగరవేయలేకపోయిన భారతీయ జనతా పార్టీ.. ఈసారి మాత్రం అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంది. మూడోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం పక్కా ప్రణాళికతో ముందుకు సాగిన బీజేపీ.. ఈసారి ఆప్కు ఏ మాత్రం ఛాన్స్ ఇవ్వకుండా అధికారాన్ని తమ సొంతం చేసుకుంది. ఇందుకోసం పక్కా సోషల్ ఇంజినీరింగ్ చేపట్టడంతో పాటు ఆప్కు ధీటుగా హామీలను ఇచ్చింది కమలం పార్టీ.ఇక ఇండియా కూటమి చీలిక కూడా ఢిల్లీలో ఆప్కు నష్టం కలిగించిందని ఫలితాల సరళి స్పష్టం చేస్తోంది. ఈ ఎన్నికల్లో ఆప్తో పొత్తుకు కాంగ్రెస్ ముందుకొచ్చినా.. అందుకు కేజ్రీవాల్ నో చెప్పారు. దీంతో కాంగ్రెస్ సొంతంగా పోటీ చేసింది. దాదాపు 7శాతానికి పైగా ఓటింగ్ను దక్కించుకుంది. ప్రభుత్వ వ్యతిరేక ఓటును కాంగ్రెస్ ఎంతో కొంత చీల్చడం కూడా బీజేపీకి కలిసొచ్చింది. ఆప్, కాంగ్రెస్కి కలిపి 50శాతం వరకు ఓట్ షేరింగ్ వచ్చినట్టు కనిపిస్తోంది.

### కమలానికి కలిసొచ్చిన కాలం

ఇక సొంతంగా పోటీ చేసిన బీజేపీ 48శాతం ఓట్లతో 40కి పైగా సీట్లను గెలుచుకుంది. బీజేపీ కంటే ఇండియా కూటమికి ఎక్కువ ఓట్లు వచ్చినా విడివిడిగా పోటీచేయడం వల్ల గెలుపు సాధ్యంకాలేదు.ఇక గెలుపు కోసం క్షేత్రస్థాయిలోనూ బీజేపీ పక్కా వ్యూహంతో ముందుకు సాగింది. ప్రతి బూత్లో కనీసం 50శాతం ఓట్లు సాధించేలా కార్యకర్తలకు లక్ష్యాన్ని నిర్దేశించింది. అసెంబ్లీ స్థాయిలో గతంలో సాధించిన కంటే 20 వేల ఓట్లను అధికంగా సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మేరకు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అధిష్ఠానం దిశానిర్దేశం చేసింది. గత కొన్ని నెలలుగా బూత్ స్థాయిలో ఓటర్ల జాబితాను బీజేపీ క్షుణ్ణంగా పరిశీలించింది. పార్టీ అనుకూల, వ్యతిరేక ఓటర్లపై కచ్చితమైన అంచనాకు వచ్చింది. తద్వారా వ్యతిరేక ఓటర్లను తమవైపు ఆకర్షించేందుకు వారితో చర్చలు జరిపేందుకు ఆ పార్టీకి అవకాశం దక్కింది.ఇక కరోనా సమయంలో ఇతర రాష్ట్రాలకు చెందిన చాలా మంది ఢిల్లీ వదలి తమ స్వస్థలాలకు వెళ్లిపోయారు. ఓటర్ల జాబితా ప్రకారం పార్టీ కార్యకర్తలు వారందరికీ ఫోన్లు చేసి ఓటు వేసేందుకు పిలిపించారు. వీరిలో ప్రధానంగా ఉత్తర్ప్రదేశ్, బిహార్, ఝార్ఖండ్, ఉత్తరాఖండ్ నుంచి వచ్చి దిల్లీలో ఉంటున్న ప్రజలపై బీజేపీ దృష్టి సారించింది. వారి ఓట్లను చాలా కీలకంగా భావించిన పార్టీ అధిష్ఠానం ఆయా రాష్ట్రాలకు చెందిన నేతలను ప్రచారకర్తలుగా నియమించింది. ఇది కూడా బీజేపీ గెలుపులో కీలకమనే చెప్పాలి.

# జగన్ 2.0 ఎలా ఉండబోతోంది....

విజయవాడ, ఫిబ్రవరి 8, వైఎస్ జగన్ జనవరి 11న లండన్ వెళ్లి ఫారిన్‌లో లాంగ్ బ్రేక్ తీసుకున్న తర్వాత యాక్టివ్ అయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇండియా వస్తూనే డైరెక్ట్ హైదరాబాద్ లేదంటే విజయవాడ కాదు.. బెంగళూరులో ల్యాండ్ అయ్యారు. యలహంక ప్యాలెస్ వెళ్లారు. తాజాగా అమరావతి వచ్చారు. సో ఇప్పుడు మ్యాటర్ జగన్ లండన్ టూర్ కాదు. తాడేపల్లి క్యాంప్ ఆఫీస్ లో విజయవాడ నగరపాలక సంస్థ వైసీపీ కార్పొరేటర్లతో పాటు ముఖ్య నేతలతో భేటీ నిర్వహించడం, అందులో చెప్పిన మాటల చుట్టూ ఇప్పుడు రాజకీయం గరంగరంగా మారింది. ఈసారి వచ్చే జగన్ 2.0 వేరుగా ఉంటుందన్నారు. కార్యకర్తల కోసం జగన్ ఏం చేస్తాడో చూపిస్తానన్నారు. గతంలో పార్టీ శ్రేణులకు ఎక్కువ ఇంపార్టెన్స్ ఇవ్వ లేకపోయానన్నారు. జగన్ 1.0లో కార్యకర్తలకు గొప్పగా చేయలేకపోయా. మొదటే ప్రజలే గుర్తొచ్చారు.. వారికోసమే తాపత్రయపడ్డానన్నారు. ఇప్పుడు కార్యకర్తల్ని చంద్రబాబు సర్కార్ పెడుతున్న ఇబ్బందులు చూస్తున్నానని, వారికి అండగా ఉంటానన్నారు. ఇప్పుడు వస్తున్న క్వశ్చన్ ఏంటంటే ఇన్నాళ్లూ కార్యకర్తల్ని ఎందుకు పట్టించుకోలేదు? విపక్షంలో ఉన్నప్పుడే గుర్తొచ్చారా అన్న పాయింట్స్ తెరపైకి వస్తున్నాయి. అంతే కాదు.. మాజీ సీఎం జగన్ మళ్లీ కలల్లో తేలిపోతున్నారా అన్నది కూడా చర్చనీయాంశమైంది. మనిషి మారలేదా అన్నది పొలిటికల్ సర్కిల్స్ లో చర్చ జరుగుతోంది. ఎందుకంటే ఏపీని వైసీపీ 30 ఏళ్ల పాటు పాలిస్తుందని, కథ మార్చేస్తామని అంటున్నారు. ఇప్పుడు జగన్ పార్టీ కార్యకర్తలకు ఇచ్చిన క్లియర్ కట్ సందేశం ఏంటంటే.. కేసులకు భయపడొద్దు, జైళ్లో పెట్టినా తగ్గొద్దు.. రెట్టించిన ఉత్సాహంతో పార్టీకోసం పని చేయాలంటున్నారు. నిజానికి ఇదే కార్యకర్తల కోసం తన తొలి టర్మ్ పాలనలో ఏమీ చేయలేదని జగన్ ఒప్పుకున్నా.. మనస్ఫూర్తిగా చెప్పలేని విషయాలు చాలానే ఉన్నాయన్న టాక్ వినిపిస్తోంది. నిజానికి పవర్ లో ఉన్నప్పుడు తాడేపల్లి ప్యాలెస్ లోకి ఎవరినీ పెద్దగా అనుమతించలేకపోయారు. నిజానికి ఏ లీడరైనా గెలవాలంటే ముఖ్య కారణం గ్రౌండ్ లెవెల్‌లో పని చేసే కార్యకర్తలే. కానీ వైసీపీలో మాత్రం గత ఐదేళ్లు పూర్తిగా రివర్స్. రావాలి జగన్.. మమ్మల్ని కలవాలి జగన్ అంటూ ఒక దశలో కార్యకర్తలు తాడేపల్లి ప్యాలెస్ ముందు నినాదాలు కూడా చేశారు. వైసీపీ ఓడిన తర్వాత కూడా వెళ్లి కలుద్దామన్న వారికి చుక్కెదురు తప్పలేదు. ఇంకా చెప్పాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. తాడేపల్లి ప్యాలెస్ ముందున్న రోడ్లలో ఆంక్షలు తొలగిపోయి సామాన్య జనం రాకపోకలకు వీలు కల్పించారు. గతంలో ఫొటోలు, గుర్తింపు కార్డులు చూపించిన తర్వాతే జనాన్ని రోడ్డుపైకి పోలీసులు అనుమతించే వారు. అదీ పరిస్థితి. నిజానికి జగన్ అసెంబ్లీకి వెళ్లడం లేదు. అక్కడ ప్రజా సమస్యలను ప్రస్తావించడం లేదు. కావాల్సినంత నెంబర్ లేకపోయినా ప్రతిపక్ష హోదా కావాలంటున్నారు. ప్రస్తుతం 11 సీట్లే వైసీపీకి ఉన్నాయి. ఇలాగే చేస్తే ఆ 11 మందిలో కూడా ఉండేదెవరో.. ఊడేదెవరో అన్న డౌట్లు పెరుగుతున్నాయి. ఎందుకంటే సభలో విపక్షం ఉండాలి. అప్పుడే ప్రజా సమస్యలపై చర్చ



జరుగుతుంది. కానీ తాను మీడియా ముందే అధికార పక్షాన్ని నిలదీస్తానని జగన్ పట్టుబట్టుక్కూర్చున్నారు. లేటెస్ట్ గా సభలో సీఎం మాట్లాడినంత టైం ఇస్తారా అని క్వశ్చన్ చేస్తున్నారు జగన్. సభలో ఎదురెదురుగా కూర్చుని ఫైటింగ్ చేసుకోవాల్సిన పని లేదని కొత్త ఫార్ములా వినిపిస్తున్నారు. జగన్ 2.0 అంటే ఉన్న 11 సీట్లు కూడా ఖతమే అని టీడీపీ నేతలు కౌంటర్లు వేస్తున్నారుప్రతిపక్షంలో ఉంటే కేసులు మీద పడుతాయి.. అధికారంలోకి వస్తే పోతాయి ఇదే ఫార్ములాతో మాజీ సీఎం జగన్ ఉంటున్నారు. వైనాట్ 175 అన్నారు. తీరా 11కు పరిమితం అయ్యారు. దారి కనిపించడం లేదు. అందుకే కార్యకర్తల రాగం అందుకున్నారా అన్న డౌట్లు పెరుగుతున్నాయి. మరోవైపు జగన్ ప్రతిపక్షంలోకి షిఫ్ట్ అయ్యాక.. మాటి మాటికి బెంగళూర్ టూర్ పెట్టుకుంటున్నారు. అక్కడ ఏం చేస్తున్నారో తెలియదు. ఎవరెవరితో భేటీలు జరుపుతున్నారో తెలియదు. అంతా సీక్రెట్. ఒకప్పుడు చంద్రబాబు, పవన్ మాటి మాటికి పక్క రాష్ట్రాలకు వెళ్తున్నారంటూ విమర్శలు చేసిన జగన్.. ఇప్పుడు అదే రూట్ లో వెళ్తున్నారు. యలహంక ప్యాలెస్‌లో మకాం వేస్తున్నారు. దీనిపైనా అధికార కూటమి పార్టీ నుంచి విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు జరిగిన పనులు, అక్రమాలపై వరుసగా కేసులు నమోదవుతున్నాయి. కూటమి ప్రభుత్వం విచారణలకు ఆదేశిస్తోంది. లేటెస్ట్‌గా లిక్కర్ కేసులో అక్రమాలు వెలుగులోకి తెచ్చేందుకు విజయవాడ సీపీ రాజశేఖర్‌బాబు నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేశారు. 2019 అక్టోబరు నుంచి 2024 మార్చి వరకూ మద్యం విధానం ముసుగులో ఏం జరిగింది. ఎవరెవరు ఎంత నొక్కారన్న విషయాలపై సిట్ తేల్చబోతోంది. ఇదే కేసుపై గతేడాది సెప్టెంబర్ 23న ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది. నాటి ప్రభుత్వ పెద్దలకు సన్నిహితులు, బినామీలకు నిర్దేశిత కమిషన్లు చెల్లించిన మద్యం సరఫరా కంపెనీలకే అత్యధిక శాతం కొనుగోలు ఆర్డర్లు ఇచ్చారన్న ఆరోపణలు ఉన్నాయి. సో దీనిపై పాలకు పాలు నీళ్లకు నీళ్లు తేల్చేయబోతున్నారు. దీనిపైనా జగన్ గరం గరం అవుతున్నారు. మద్యం లింకులకు తమ పార్టీ వాళ్లకు ఏం సంబంధం అంటున్నారు. ఇప్పటికే వైసీపీలో చాలా మందికి కేసుల భయం పట్టుకుంది. నందిగం సురేశ్, కుక్కల విద్యాసాగర్, బోరుగడ్డ అనిల్ లాంటి వారు జైలుకెళ్లారు. సజ్జల విచారణ ఎదుర్కొన్నారు. కేసులు.. కోర్టులు విచారణలంటూ తిరుగుతున్నారు. ఇంకొందరైతే రాష్ట్రం వదిలేసి తమ సొంత పనులు చూసుకునేందుకు వెళ్లిపోతున్నారంటున్నారు. సిచ్యువేషన్ ఇలాగే ఉంటే పార్టీ సంగతేంటన్న ప్రశ్నలూ వస్తున్నాయి. మరోవైపు గత ప్రభుత్వ హయాంలో ఎంతమందిపై అక్రమ కేసులు పెట్టారో గుర్తు చేసుకోవాలని మంత్రి లోకేష్ కౌంటర్ ఇచ్చారు. నాయకుడు ఒకటి చెప్పారంటే దాన్ని కచ్చితంగా ఫాలో అయి అందరికీ ఆదర్శంగా ఉండాలి. కానీ జగన్ విషయంలో అలా జరగడం లేదు. ప్రభుత్వాన్ని నిలదీస్తానంటున్న మాజీ సీఎం అసెంబ్లీకి మాత్రం వెళ్లడానికి ఇష్టం చూపడం లేదు. భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 190 ప్రకారం 60 రోజుల పాటు ఒక ఎమ్మెల్యే సభ అనుమతి లేకుండా అన్ని సమావేశాలకు గైర్హాజరైతే, సభ అతని స్థానాన్ని ఖాళీగా ప్రకటించవచ్చని చెబుతోంది. అయితే 60 రోజుల వ్యవధిని లెక్కించడంలో, సభను ప్రోరోగ్ చేసిన లేదా వరుసగా నాలుగు రోజుల కంటే ఎక్కువ కాలం వాయిదా వేసిన కాలానికి లెక్కలోకి తీసుకోవద్దన్న నిబంధన ఉంది. సో వేటు పడకుండా ఉండాలంటే అసెంబ్లీకి వచ్చి టెక్నికల్‌గా సంతకం చేసి వెళ్లేలా చూసుకుంటారన్న టాక్ వినిపిస్తోంది. మొత్తంగా గత ఐదేళ్లలో ఎలా విధ్వంసం చేశారో కూటమి పార్టీలు లెక్కలతో సహా వినిపిస్తున్నాయి. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

# ఆ ముగ్గురిలో ఎవరికి...ఉత్తరాంధ్ర పీఠంపై ఆశలు

విశాఖపట్టణం, ఫిబ్రవరి 8 వైసీపీ సభ్యత్వానికి, ఎంపీ పదవికి రాజీనామా చేశారు విజయసాయిరెడ్డి. దీంతో ఫ్యాన్ పార్టీలో ఆయన శకం ముగిసింది. ఆయన రాజీనామాతో ఉత్తరాంధ్ర నేతలు సంబరాలు చేసుకున్నారు. స్థానికేతర నాయకుడ్ని తమ నెత్తిన రుద్దుతున్నారంటూ కొందరు గుర్రుగా ఉన్నారు. సాయిరెడ్డి వెళ్లిపోవడంతో నేతలు రిలీఫ్‌గా ఫీలవుతున్నారు. ఈసారి ఉత్తరాంధ్ర కో-ఆర్డినేటర్ పదవి తమ ప్రాంతం వారికి దక్కుతుందనే ఆలోచనలో ఉన్నారు విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నేతలు. ఈ పదవికి ఉత్తరాంధ్ర నుంచి ముగ్గురు నేతలు పోటీపడుతున్నారట. తొలుత ఈ పదవి వైవీ సుబ్బారెడ్డి అప్పగించాలని ప్లాన్ చేసిందట వైసీపీ హైకమాండ్. కాకపోతే ఉత్తరాంధ్ర నేతల నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమైనట్టు సమాచారం. వైవీ హయాంలో కేవలం రెండు సీట్లకు పార్టీ పరిమితమైందని, ఆయనకు ఇస్తే కేడర్ చెదిరిపోయే ప్రమాదముందని నేతలు అధిష్టానం వద్ద ప్రస్తావించారట. ఆ పదవికి ఉత్తరాంధ్ర నేతలను నియమించాలనే ఆలోచన చేస్తోంది. ఉత్తరాంధ్ర రీజినల్ కో-ఆర్డినేటర్ పదవికి ముగ్గురు నేతలు రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. వారంతా మాజీ మంత్రులే కావడం గమనార్హం. ఒకరు ధర్మాన ప్రసాదరావు, మరొకరు బొత్స సత్యనారాయణ, ఇంకొకరు గుడివాడ అమర్నాథ్. తొలుత ఈ పదవిని ధర్మాన ప్రసాదరావు లేదా కృష్ణదాస్‌కు ఇవ్వాలని భావించిందట. తర్వాత ఏమైందోగానీ వెనక్కి తగ్గిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఓటమి తర్వాత ప్రసాదరావు పార్టీలో యాక్టివ్‌గా లేరు. కేడర్‌ను పలకరించిన పాపాన పోలేదు. జగన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశాలకు, ఆందోళన కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఒకవేళ ఆ పదవి ఇచ్చినా న్యాయం చేస్తారన్న నమ్మకం నేతల్లో కనిపించలేదు. మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ పేరు వెలుగులోకి వచ్చింది. తొలుత ఆయనను ఆ పదవి ఇవ్వాలని భావించినా, ఎందుకోగానీ ఆ పార్టీ వెనక్కి తగ్గిందని సమాచారం. కేవలం ప్రత్యర్థులపై విమర్శలు తప్పితే.. నేతలు, కేడర్‌తో ఆయనకు అంతగా సంబంధాలు లేవన్నది వైసీపీ అంతర్గత రిపోర్టులో తేలిందట. దీంతో ఆయన్ని పక్కన పెట్టేసినట్టు తెలుస్తోంది. ఇక మూడో వ్యక్తి మాజీ మంత్రి, మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ రేసులో ఉన్నట్లు వార్తలొస్తున్నాయి. ఈ పదవి ఆయనకు దక్కే అవకాశమున్నట్లు తెలుస్తోంది. మొన్నటి ఎన్నికల్లో ఓటమి తర్వాత స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత మండలిలో అడుగుపెట్టడం, ప్రతిపక్ష నేతగా కేబినెట్ ర్యాంకు సొంతం చేసుకున్నారు. ఆ తరహా హోదా వైసీపీలో కేవలం బొత్సకు మాత్రమే ఉంది. బొత్స సామాజిక వర్గం విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో బలంగా ఉంది. నేతలను సమన్వయం చేసి కలిసి పని చేసిన నేతగా ముద్ర ఉంది. ఆయనకు ధీటైన నేత లేకపోవడంతో కలిసి రావడం ఖాయమని అంటున్నారు. రేపో మాపో ఉత్తర్వులు రావచ్చన్నది బొత్స మద్దతుదారుల మాట. మరి హైకమాండ్ బొత్సకు ప్రయార్టీ ఇస్తుందా? ఎలాగూ ప్రతిపక్ష నేతగా ఉండడంతో మరొకరికి ఆ పదవి ఇవ్వాలనే ఆలోచనలో ఉందా? ఇలాంటి ప్రశ్నలు ఉత్తరాంధ్ర నేతలను వెంటాడుతున్నాయి. కాకపోతే కడప ఎంపీ అవినాష్ రెడ్డికి ఇచ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదని అంటున్నారు. గడిచిన పదేళ్లు ఉత్తరాంధ్ర కో-ఆర్డినేటర్ పదవిని దగ్గరవాళ్లకు మాత్రమే ఇచ్చారు జగన్. ఇప్పుడు అవినాష్ రెడ్డికి ఇచ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదని అంటున్నారు. మొత్తానికి ఈ గాసిప్స్‌కు తెరపడాలంటే కొద్దిరోజులు వెయిట్ చేయక తప్పదు మరీ

## భారత్ మాలలోకి.. బెజవాడ బైపాస్

విజయవాడ, ఫిబ్రవరి 8 ( , విజయవాడ వాసుల దశాబ్దాల కల సాకారం కాబోతోంది. ట్రాఫిక్ వల్ల ఎన్నో ఏళ్లుగా పడుతున్న నరకయాతన నుంచి విముక్తి లభించనుంది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న విజయవాడ పశ్చిమ బైపాస్ దాదాపు పూర్తి కావొచ్చింది. ఈ రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. కోల్‌కత్తా- చెన్నై ఎన్‌హెచ్ 16 జాతీయ రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది. ముఖ్యంగా విజయవాడలో మరీ ఎక్కువ. ఈ పరిస్థితి చెక్ పెట్టాలని ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీంట్లో భాగంగా.. జాతీయ రహదారిపై రద్దీని తగ్గించడానికి బైపాస్ రోడ్డును నిర్మించాలని సంకల్పించింది. దీని ద్వారా విజయవాడ నగరంలోకి వెళ్లకుండానే హైదరాబాద్, విశాఖపట్నం, చెన్నై వెళ్లేలా నిర్మాణం చేపట్టారు. అమరావతికి కనెక్టివిటీ పెంచడం కోసం 20017లో అప్పటిలో ప్రభుత్వం పక్కా ప్రణాళిక రూపొందించింది. గన్నవరం సమీపంలోని చిన్న అవుటుపల్లి నుంచి.. మంగళగిరి సమీపంలోని కాజా టోల్‌గేట్ వరకు బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని ప్రతిపాదించింది. 47 కిలోమీటర్ల మేర దీన్ని నిర్మించాలని ప్లాన్ చేశారు. దీనికోసం భూసేకరణ చేసి.. ఆరు వరుసల నిర్మాణానికి సంబంధించి డీపీఆర్ సిద్ధం చేసి.. అప్పటి కేంద్ర ప్రభుత్వానికి పంపింది. కేంద్రం ఈ ప్రాజెక్టును భారత్ మాలలో చేర్చి.. నిర్మాణ బాధ్యతలను జాతీయ రహదారుల విభాగానికి అప్పగించింది. దీన్ని పలు ప్యాకేజీలుగా విభజించి నిర్మాణ పనులు చేపట్టారు. చిన్నఅవుటుపల్లి నుంచి గొల్లపూడి వరకు ప్యాకేజీ 3గా ప్రకటించి.. నిర్మాణ బాధ్యతలను మేఘా సంస్థకు అప్పగించారు. గొల్లపూడి నుంచి కాజా టోల్‌గేట్ వరకు ప్యాకేజీ 4గా విభజించి.. నవయుగ, ఆదానీ గ్రూప్ సంస్థలకు నిర్మాణ బాధ్యతలు ఇచ్చారు. 2021లో నిర్మాణ సంస్థలు పనులు ప్రారంభించి.. శరవేగంగా చేశాయి. చిన్నఅవుటుపల్లి నుంచి గొల్లపూడి మార్గంలో దాదాపు 95 శాతం పనులు పూర్తయ్యాయి. విజయవాడ పశ్చిమ బైపాస్ రోడ్డు పనులను రూ.11,048 కోట్లతో చేపట్టారు. తాజాగా నిర్మించే రోడ్డు నిర్మాణంలో ప్రమాదాలకు తావు లేకుండా భద్రతా చర్యలు తీసుకున్నారు. ఈ బైపాస్ నిర్మాణంతో.. విజయవాడ శివారు ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందున్నాయి.

## భారత్ మాలలోకి.. బెజవాడ బైపాస్

విజయవాడ, ఫిబ్రవరి 8 , విజయవాడ వాసుల దశాబ్దాల కల సాకారం కాబోతోంది. ట్రాఫిక్ వల్ల ఎన్నో ఏళ్లుగా పడుతున్న నరకయాతన నుంచి విముక్తి లభించనుంది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న విజయవాడ పశ్చిమ బైపాస్ దాదాపు పూర్తి కావొచ్చింది. ఈ రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. కోల్‌కత్తా- చెన్నై ఎన్‌హెచ్ 16 జాతీయ రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది. ముఖ్యంగా విజయవాడలో మరీ ఎక్కువ. ఈ పరిస్థితి చెక్ పెట్టాలని ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీంట్లో భాగంగా.. జాతీయ రహదారిపై రద్దీని తగ్గించడానికి బైపాస్ రోడ్డును నిర్మించాలని సంకల్పించింది. దీని ద్వారా విజయవాడ నగరంలోకి వెళ్లకుండానే హైదరాబాద్, విశాఖపట్నం, చెన్నై వెళ్లేలా నిర్మాణం చేపట్టారు. అమరావతికి కనెక్టివిటీ పెంచడం కోసం 20017లో అప్పటిలో ప్రభుత్వం పక్కా ప్రణాళిక రూపొందించింది. గన్నవరం సమీపంలోని చిన్న అవుటుపల్లి నుంచి.. మంగళగిరి సమీపంలోని కాజా టోల్‌గేట్ వరకు బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని ప్రతిపాదించింది. 47 కిలోమీటర్ల మేర దీన్ని నిర్మించాలని ప్లాన్ చేశారు. దీనికోసం భూసేకరణ చేసి.. ఆరు వరుసల నిర్మాణానికి సంబంధించి డీపీఆర్ సిద్ధం చేసి.. అప్పటి కేంద్ర ప్రభుత్వానికి పంపింది. కేంద్రం ఈ ప్రాజెక్టును భారత్ మాలలో చేర్చి.. నిర్మాణ బాధ్యతలను జాతీయ రహదారుల విభాగానికి అప్పగించింది. దీన్ని పలు ప్యాకేజీలుగా విభజించి నిర్మాణ పనులు చేపట్టారు. చిన్నఅవుటుపల్లి నుంచి గొల్లపూడి వరకు ప్యాకేజీ 3గా ప్రకటించి.. నిర్మాణ బాధ్యతలను మేఘా సంస్థకు అప్పగించారు. గొల్లపూడి నుంచి కాజా టోల్‌గేట్ వరకు ప్యాకేజీ 4గా విభజించి.. నవయుగ, ఆదానీ గ్రూప్ సంస్థలకు నిర్మాణ బాధ్యతలు ఇచ్చారు. 2021లో నిర్మాణ సంస్థలు పనులు ప్రారంభించి.. శరవేగంగా చేశాయి. చిన్నఅవుటుపల్లి నుంచి గొల్లపూడి మార్గంలో దాదాపు 95 శాతం పనులు పూర్తయ్యాయి. విజయవాడ పశ్చిమ బైపాస్ రోడ్డు పనులను రూ.11,048 కోట్లతో చేపట్టారు. తాజాగా నిర్మించే రోడ్డు నిర్మాణంలో ప్రమాదాలకు తావు లేకుండా భద్రతా చర్యలు తీసుకున్నారు. ఈ బైపాస్ నిర్మాణంతో.. విజయవాడ శివారు ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందున్నాయి. గతంలో విజయవాడ నుంచి నున్న వైపు వెళ్లేందుకు సరైన రోడ్డు మార్గం లేదు. దీంతో ఆవైపు ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదు. ఇప్పుడు ఈ బైపాస్ నిర్మాణంతో.. ఆ ప్రాంత రూపురేఖలు మారిపోయాయి. ఈ రోడ్డును అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి నిర్మించారు. 100 కిలోమీటర్ల వేగంతో వెళ్లేలా దీన్ని నిర్మించారు. పరిమిత వేగం దాటితే గుర్తించేలా.. స్పీడ్ గన్స్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అటు సోలార్ సిస్టమ్ లైటింగ్ ఏర్పాటు చేశారు. రోడ్డు మొత్తం వీటిని అమర్చారు. ఎక్కడా చీకటి ఉండకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఇక ప్రమాదాలు జరగకుండా.. అవసరమైన ప్రతిచోటా సైన్ బోర్డులు ఏర్పాటు చేశారు. స్పీడ్ తగ్గించాల్సిన ప్రాంతాల్లో ఇండికేషన్స్ పెట్టారు. పశ్చిమ బైపాస్ నిర్మాణంతో.. దీనివెంట రియల్ ఎస్టేట్ వెంచర్లు వెలిశాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు భూములు కొనుగోలు చేయడంతో.. ధరలు బాగా పెరిగాయని అక్కడి ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# మంత్రి సుభాష్ కు డేంజర్ బెల్స్



విజయవాడ, ఫిబ్రవరి 8 ఆంధ్రప్రదేశ్‌లో సాధారణ ఎన్నికలు పూర్తయ్యి ఫలితాలు వెలువడ్డాక అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో ఒకటే టాపిక్ నడిచింది.. అదృష్టం ఆయనదే అంటూ కేవలం పొలిటికల్ సర్కిల్స్‌లో మాత్రమే కాదు అన్ని వర్గాల్లోనూ ఈ మాట వినిపించింది. ఇక కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక మంత్రివర్గ ఏర్పాటులో మంత్రులు పేర్ల జాబితాలో అనూహ్యంగా ఆయనపేరు రావడం అదృష్టం అంటే మాములు అదృష్టం కాదు. మొత్తం మీద నక్కతోక తొక్కాడురా... అంటూ అన్ని వర్గాల ప్రజలు తెగ చర్చించుకున్నారు. పార్టీలోకి వచ్చి నెలరోజులు గడవకుండానే ఎమ్మెల్యే టిక్కెట్టు దక్కించుకుని, ఆపై ఎమ్మెల్యేగా గెలిచి, ఏకంగా మంత్రి పదవినే కొట్టేశారంటూ వస్తోన్న న్యూస్ నెట్టింట తెగ చక్కర్లు కొట్టాయి. ఎప్పటి నుంచో పార్టీలో సీనియర్లుగా ఉన్నవారికి సైతం దక్కని అవకాశం దక్కిన ఆయనే రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్. అందుకే సుభాష్‌కు మంత్రి పదవి దక్కడం చాలా మందికి మింగుడుపడని అంశంగా మారింది. ఇదిలా ఉంటే సుభాష్‌పై పలు ఆరోపణలు ఇటీవల కాలంలో వెల్లువెత్తుతున్నాయి. పార్టీ సభ్యత్వాలు, పట్టభద్రుల ఓటు నమోదు విషయంలో స్వయంగా చంద్రబాబు నుంచే అక్షింతలు పడటం తెలిసిందే. ఇప్పుడు అనుచరుల తీరు మంత్రి సుభాష్‌కు తలనొప్పిగా మారుతోంది. శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన మంత్రి వాసంశెట్టి సుభాష్ స్వస్థలం అమలాపురం. ఆయన టీడీపీలోకి రాకముందు వైసీపీలో ఉన్నారు. ఆయన సామాజిక వర్గానికి చెందిన కొందరు యువకులు మంత్రి పేరు చెప్పుకుని దందాలు చేస్తున్నారు. పి.గన్నవరం మండల పరిధిలో ఇటీవల ఇసుక తవ్వకాలకు సంబంధించి ఓ వివాదంలో ఇదే జరిగింది. తాము మంత్రి సుభాష్ మనుషులమని ఏం చేసుకుంటారో చేసుకోండని డైరెక్ట్‌గా తహసీల్దార్‌నే బెదిరించారట. అసలు విషయం ఏంటంటే... పి.గన్నవరంలో గోదావరి చెంతన ఇసుక తవ్వుతున్న జేసీబీని తహసీల్దార్ పల్లవి సీజ్ చేయించారు. వెంటనే అక్కడకు చేరుకున్న కొందరు యువకులు వారిపై విరుచుకుపడ్డారు. మంత్రి మనుషులమని దుర్భాషలాడారని అక్కడి అధికారులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. అంబాజీపేటకు చెందిన ఓదళిత యువకుడిని సుభాష్ అనుచరులమని కొందరు అమలాపురంలో చావబాదారు.. దీనిపై మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ సైతం ఆగ్రహం వ్యక్తం చేసి సుభాష్ నీ ప్రవర్తన మార్చుకోవాలంటూ హెచ్చరించారు. ఇలా అనేక ఘటనలో మంత్రి సుభాష్ పేరుతో ముడిపడి ఉండడం ప్రజల్లో చులకన అవుతున్నారనే విమర్శలు ఉన్నాయి. కార్మిక శాఖ మంత్రి సుభాష్ ప్రాతినిధ్యం వహిస్తున్న రామచంద్రపురం నియోజకవర్గంలోనూ అనుచరుల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రచారం జరుగుతోంది.. ఓ భూమిని కబ్జా విషయంలో సుభాష్ అనుచరులు కీలకంగా ఉన్నారన్నది ఓ కుటుంబం తీవ్రంగా ఆరోపించింది. ఉద్యోగాలు ఇప్పిస్తామని వసూళ్లపర్వం మొదలుపెట్టినట్లు మంత్రి ముఖ్య అనుచరుడిపై మంత్రి సుభాష్ అనుచరులు దందా చేస్తున్నారని పలువురు ఎమ్మెల్యేలు కూడా అధిష్టానానికి ఫిర్యాదు చేయించినట్లు సమాచారం. వీటన్నింటికి తోడు శాఖాపరంగా కూడా సుభాష్‌పై చంద్రబాబు సానుకూలంగా లేరని చెబుతున్నారు. మంత్రిమండలి సమావేశంలో విడుదల చేసిన ర్యాంకుల్లో ఆయన ఆఖరి స్థానంలో ఉండటం దీనికి నిదర్శనం అంటున్నారు. ఇలా ఇంటా బయట తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు సుభాష్

# టీడీపీలో జగన్ పై చర్చోపచర్చలు

కాకినాడ, ఫిబ్రవరి 8 , సీపీ అధినేత వైఎస్ జగన్ ను తక్కువగా అంచనా వేయడం ఎంత మాత్రం తగదని టీడీపీ సీనియర్ నేతలు సూచిస్తున్నారు. జగన్ మీద కేవలం విమర్శలు చేస్తే సరిపోదని తాము చేసిన అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలను అమలు చేయాలని కూడా చెబుతున్నారు. జగన్ అండర్ ఎస్టిమేట్ వేస్తే రాజకీయంగా ఇబ్బందులు తప్పవని కూడా హెచ్చరిస్తున్నారు. ఈ విషయం చంద్రబాబుకు కూడా తెలియంది కాదు. జగన్ ను సాదాసీదాగా వదిలేసే నేత మాత్రం కాదు. జగన్ అన్ని రకాలుగా బలంగానే ఉన్నారు. గత ఎన్నికల్లో మూడు పార్టీలు కలిసినా నలభై శాతం ఓట్లు వైసీపీకి వచ్చాయంటే ఎంత స్ట్రాంగ్ గా నియోజకవర్గాల్లో పాతుకు పోయారో వేరే చెప్పాల్సిన పనిలేదు. నిజానికి జగన్ బలం లీడర్లు కాదు. క్యాడర్. ఓటు బ్యాంకు. జగన్ కు ఇప్పటికీ తనకంటూ ఒక ప్రత్యేక మైన ఓటు బ్యాంకును క్రియేట్ చేసుకున్నారు. 2014 నుంచి ఆ ఓటు బ్యాంకు చెక్కు చెదరడం లేదు. పైగా పెరగడమే తప్పించి తగ్గడం అనేది జరగదన్నది కూటమి నేతలకు తెలియంది కాదు. నియోజకవర్గాల్లో బలమైన క్యాడర్ ఉండటంతో పాటు నేతలు కూడా ఉన్నారు. ద్వితీయ శ్రేణి నేతలు కూడా బలవంతులైన వారు న్నారు. సామాజికవర్గం పరంగానూ, ఆర్థికంగానూ బలమైన నేతలుండటం ఫ్యాన్ పార్టీకి ప్లస్ పాయింట్ అని చెప్పాలి. అంతే తప్ప అలా గాలికి వచ్చి ఇలా వెళ్లిపోయే నేత కాదన్నది చంద్రబాబుకు కూడా తెలుసు. అందుకే జగన్ విషయంలో ఆచితూచి వ్యవహరించాలి.. తమ పార్టీలకు చెందిన ఓటు బ్యాంకు ప్రతి ఎన్నికల్లో మారుతుంటుంది తప్పించి జగన్ ది స్ట్రాంగ్ అయిన ఓటు బ్యాంకు. రాజశేఖర్ రెడ్డి ఏర్పరచిని ఓటు బ్యాంకును కొల్లగొట్టడమంటే అంత ఈజీ కాదన్న విషయం అందరికీ తెలుసు. అదే సమయంలో బేస్ లెవెల్లో కరుడు కట్టిన కార్యకర్తల బలం కూడా అదనం కావడంతో పాటు జగన్ ఆర్థికంగా బలవంతుడు కావడంతో ఏ ఎన్నికల్లోనైనా ఎదుర్కొనడం అంత సులువు కాదు. అందులోనూ ఒంటరిగా పోటీ చేసి గెలుపొందడం సాధ్యం కాదన్నది ఇటు చంద్రబాబుకు, అటు అడ్డుకోవడానికి కూటమి ని కంటిన్యూ చేయడం తప్ప మరోదారి వారికి లేదు. అందుకే జగన్ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించకూడదని సీనియర్ నేతలు పదే పదే చెబుతున్నారు. జగన్ కు ఉన్న ఇమేజ్ ను కూడా తగ్గించాలనుకోవడం వృథా ప్రయాసే అవుతుందని, అందువల్ల మొన్నటి ఎన్నికల్లో పోలయిన ఓట్లు పక్కకు పోకుండా చూసుకోవడం, కూటమి పార్టీ క్యాడర్ ను కలసికట్టుగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవడం వంటివి చేయాల్సి ఉంటుందన్నది ఎక్కువ మంది అభిప్రాయంగా వినిపిస్తుంది.

## శ్రీశైల క్షేత్రంలో నేడుస్వర్ణరథోత్సవం

విభారే న్యూస్. కర్నూలు ప్రతినిధి దేవస్థానం వైదిక కమిటీ వారి సూచన మేరకు ప్రతిమాసములో వచ్చే ఆరుద్రా నక్షత్రం రోజున శ్రీస్వామిఅమ్మవార్ల స్వర్ణరథోత్సవం నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. లోకకల్యాణార్థం ప్రతీమాసం ఈ స్వర్ణరథోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోంది. నేడు ఆరుద్రానక్షత్రాన్ని పురస్కరించుకుని ఉదయం ఈ స్వర్ణ రథోత్సవం జరిపించబడుతుంది. గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు తిరిగి అక్కడి నుండి బయలువీరభద్రస్వామి ఆలయం వరకు ఈ స్వర్ణరథోత్సవం జరుగును ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని ముందుగా వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడుతాయి. అనంతరం స్వర్ణరథోత్సవం జరిపించబడుతుంది. కావున భక్తులందరు కూడా ఈ స్వర్ణరథోత్సవంలో పాల్గొని తరించగలరని (కార్యనిర్వహణాధికారి తెలియజేశారు

## శ్రీశైల దేవస్థానంలో సహాయ ఇంజనీరుపై వేటు

విభారే న్యూస్. కర్నూల్ ప్రతినిధి దేవస్థానంలో సహాయ ఇంజనీరుగా ఒప్పంద పద్ధతిపై విధులు నిర్వహిస్తున్న వి. రాజేశ్వరరావు నిన్నటి రోజు (07)న శ్రీశైలంలో తన నివాస గృహంలో శ్రీ ఎం. ఎ. రజాక్ అనే స్థానికుడితో కలిసి మద్యం సేవిస్తున్నట్లుగాను, సదరు సమాచారాన్ని తెలుసుకున్న పోలీసులు వారిరువురిని పోలీస్ స్టేషన్ తరలించి, స్టేషన్కు బెయిల్ మంజూరు చేసినట్లుగాను దేవస్థానం దృష్టికి వచ్చినది. కాగా దేవదాయచట్టం 30/1987 అనుసరించి క్షేత్రపరిధిలో పొగత్రాగడం, మద్యపానం, మాంసాహారాన్ని భుజించడం పూర్తిగా నిషేధించడం జరిగింది. ఈ విషయమై క్షేత్రపరిధిలో పలుచోట్ల సూచికబోర్డులు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. కానీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన శ్రీ వి. రాజేశ్వరరావు, సహాయ ఇంజనీరు వారిని విధుల నుంచి నిలుపుదల చేయడం జరిగింది. అదేవిధంగా సదరు మద్యం సేవించిన వ్యక్తులు ఇరువురిపైనా కూడా చట్టపరంగా కేసు నమోదు చేసి తగు దర్యాప్తు జరిపించవలసినదిగా దేవస్థాన భద్రతా విభాగం ద్వారా స్టేషన్ హౌస్ ఆఫీసర్, శ్రీశైలం వన్టేన్ పోలీస్ వారికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భముగా ఈవో మాట్లాడుతూ శ్రీశైలక్షేత్రపరిధిలో మద్యం సేవించుట, పొగత్రాగుట, జూదమాడుట, మత్తుపదార్థాలను సరఫరా చేయుట, విక్రయించుట, సేవించుట మొదలైనవి నిషేధము మరియు నిషిద్ధము. ఇందుకు భిన్నముగా వ్యవహరించిన సిబ్బంది అయినా, మరే ఇతర వ్యక్తులు అయినా చట్ట ప్రకారంగా తగు చర్యలు తీసుకోబడుతాయని కార్యనిర్వాహణాధికారి హెచ్చరించడమైనది.

## హరి హర క్షేత్రంలో ముగిసిన బ్రహ్మోత్సవాలు





విభారే న్యూస్. కర్నూలు, ఫిబ్రవరి 8 స్థానిక సంకల్పాగ్ నందు ఉన్న హరిహర క్షేత్రంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శనివారంతో ముగిసాయి. గత నెల 30 తేదీన ధ్వజారో హనతో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు పది రోజులపాటు వైభవంగా నిర్వహించారు. శనివారం పవిత్ర తుంగభద్ర నదిలో మీద పండితులు స్వామి వారికి శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించి బ్రహ్మోత్సవాలకు ముగింపు పలికారు. స్వామివారికి చక్రస్నానం నిర్వహిస్తున్న సందర్భంలో మూడు గరుడ పక్షులు వచ్చి చక్రస్నానం నిర్వహిస్తున్నపై భాగంలో ప్రదక్షిణలు చేసి వెళ్లడం భక్తులను ఆశ్చర్యానికి గురిచేసింది. పది రోజులపాటు భక్తిశ్రద్ధలతో తిరుమలలో నిర్వహించే విధంగానే ఇక్కడ కూడా నిర్వహించడం వల్ల స్వామివారి అనుగ్రహం వల్లనే గరుడ పక్షులు ప్రదక్షిణలు చేశాయని భక్తులు చెప్పుకుంటున్నారు. అలాగే చక్ర స్నానానికి ముందు తేలికగా ఉన్నటువంటి స్వామివారి విగ్రహం, చక్రస్నానం అనంతరం బరువెక్కి పోవడం కూడా వెంకటేశ్వర స్వామి మహిమకు నిదర్శనమని పండితులు తెలిపారు.

# మాక్స్ సీడ్స్ వారి మిరప రైతులకు అవగాహనా సదస్సు





విభారే న్యూస్. కర్నూల్ ప్రతినిధి మాక్స్ సీడ్స్ వారి ఆధికదిగుబడులు ఇచ్చే హైబ్రిడ్ మిరప రకం మాక్స్ సీడ్స్ వారి మిరప విత్తనాలతో అధిక దిగుబడులు సాధించుకోవచ్చని మాక్స్ సీడ్స్ కంపెనీ ఏరియా మేనేజర్ శేఖర్ రెడ్డి అన్నారు. శనివారం కొలిమిగుండ్ల మండల కేంద్రమైన కొటకోండ గ్రామ శివారులో ఈశ్వరెడ్డి అనే రైతు మిరప పంట పొలంలో క్షేత్ర ప్రదర్శన కార్యక్రమం నిర్వహించి రైతులకు అవగాహనా కల్పించారు హైబ్రిడ్ మిర్చి యజ్ఞ అనే రకము అన్ని రకాల తెగుళ్ళను మరియు చీడపిడలను తట్టుకొని అధిక దిగుబడులు ఇస్తుందని తెలిపారు ఇ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో రైతులు తరలివచ్చి విరగ కాసిన మిరప పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు రైతులతో మాట్లాడుతూ నూతన వంగడాలైన యజ్ఞ అనే మిరప రకము సాగు చేసిన రైతులకు ఎకరాకు 30నుండి 40క్వింటాళ్ల వరకు పంట దిగుబడి సాధించవచ్చు అని అన్నారు ఈ కార్యక్రమం లొ రైతు ఈశ్వరెడ్డి మాట్లాడుతూ ఇరకం నల్లికి మరియు అన్ని రకాల తెగుళ్లకు బాగా తట్టుకొని 30నుండి 40 క్వింటాల దిగుబడి వస్తుంది అని తెలిపాడు ఈ కార్యక్రమంలో మ్యాక్స్ సీడ్స్ సిబ్బంది ఏరియా సెల్స్ మేనేజర్ శేఖర్ రెడ్డి,సెల్స్ ఆఫీసర్ ,రామచంద్రరెడ్డి పాల్గొన్నారు వీరితో పాటు వివిధ గ్రామాల రైతులు కోటపాడు ,రెడ్డిపల్లె,పెరుసోముల ,అల వకోండ ,పెద్ద వెంతుల ,చిన్న వెంతుల ,కమ్మవారిపల్లి ,లక్ష్మీ పల్లి గ్రామాల రైతులు పాల్గొన్నారు మాక్స్ సీడ్స్ వారి యజ్ఞ మరియు ఇతర అన్ని రకాల విత్తనాలు శ్రీవేంకటేశ్వర ఆగ్రో ఏజెన్సీస్ మైదుకూరు నందు లభించును అని తెలిపారు

## మహాకుంభమేళాకు వెళ్లే నంద్యాల జిల్లా ప్రజలకు ప్రత్యేక రైళ్లు - నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి






కర్నూలుమహా కుంభమేళాకు వెళ్ళే నంద్యాల జిల్లా భక్తులకు రైల్వే శాఖ శుభవార్త చెప్పిందని, నంద్యాల జిల్లా లోని డోన్, కర్నూలు రైల్వే స్టేషన్ మీదుగా మహా కుంభ మేళా కోసం వెళ్ళే భక్తులకు స్పెషల్ రైలు సౌకర్యం దక్షిణ మధ్య రైల్వే కల్పించిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. శనివారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ట్రెయిన్ నెంబర్ 07117/07118 తిరుపతి – దానపూర్ – తిరుపతి రైలు నంద్యాల జిల్లా లోని డోన్ జంక్షన్ రైల్వే స్టేషన్ నుండి 15-02-25 (శనివా రం) 6:30 కు బయలుదేరి ఉత్తర ప్రదేశ్ లోని ప్రయాగరాజ్ కి 16-02-24 ఆదివారం రోజు సాయంత్రం 5:30 గంటలకు చేరుకుంటుందని, తదనంతరం మళ్ళీ తిరుగుప్రయానంలో 17-02-25 (సోమవారం) రాత్రి 8:30 గంటలకు ప్రయాగరాజ్ లో బయలు దేరి డోన్ జంక్షన్ కి 19-01-25(బుధవారం) ఉదయం 5:45 గంటలకు చేరుకుంటుందని, ఈ రైలు కర్నూలు,కాచిగూడ, నాగపూర్ మార్గంలో ప్రయాగరాజ్ కు వెళ్తుందని ఎంపీ బైరెడ్డి శబరి వివరించారు. ఇదే రైలు కర్నూలు మీదుగా వెళ్తుందని కాబట్టి నంద్యాల వాసులు కర్నూలు నుంచి కూడా ప్రయాణం చెయ్యవచ్చుననీ ఆమె తెలిపారు. నంద్యాల జిల్లా నుంచి మహాకుంభ మేళాకు వెళ్లే భక్తులు ఈ రైలును ఉపయోగించుకోవాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

## మంచి అవకాశాల కోసం వెంట పడాలి : మాజీ ఎంపీ



కర్నూలు స్పోర్ట్స్, ఫిబ్రవరి 8 (శ్రీ చక్ర ) : మారుతున్న కాలానికి అనుగుణంగా మంచి అవకాశాల కోసం క్రీడాకారులు సాధన చేసి ఉజ్వల భవిష్యత్తును పెంపొందించుకోవాలని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ వ్యాఖ్యానించారు. శనివారం స్థానిక కర్నూలు క్లబ్ టెన్నిస్ కోర్టులో ఏర్పాటు చేసిన 8వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ పోటీల ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. క్రీడాకారులు తమ సాధనకు అనుగుణంగా విద్య, ఉద్యోగ అవకాశాలు ఉండే క్రీడలను ఎంచుకోవాలన్నారు. తద్వారా ఆరోగ్యం మానసిక వికాసం లభిస్తుందన్నారు. విద్యార్థులు నిరంతర శారీరక శ్రమ ద్వారా రాణిస్తేఆరోగ్యం పెంపొందింది అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలోవాసవిఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ ధన్య, రాష్ట్ర సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్, జిల్లా సంఘం కార్యదర్శి నవీన్ శావల్, గీత సంఘం ప్రతినిధులు రేవంత్, సురేష్, పిఈటీ లు చిన్న సుంకన్న, సుప్రియ, గీత, సుప్రియ ,రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి నిజ రూప దర్శనం



మంత్రాలయం, ఫిబ్రవరి 8( : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం సమీపంలోని కర్నాటక రాష్ట్రంలో వెలసిన శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి నిజ రూప దర్శనం భక్తులు చేసుకున్నారు. శనివారం ఏకాదశి సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్యామాచార్ ఆధ్వర్యం లో, శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామికి నిర్మల్య అభిషేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం ఆంధ్ర, తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు స్వామి నిజ రూప దర్శనం చేసుకుని మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు గురుభీమాచార్, అనంతాచార్, భారతీశాచార్ తదితర ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వాల్మీకుల ఎస్టీ బిల్లు ఇప్పుడే సాధించుకోవాలి

-ఇప్పుడు కాకపోతే ఎస్టీ బిల్లు మరెప్పుడూ సాధించలేము
-రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ: రాష్ట్ర అధ్యక్షులు బి లక్ష్మన్న.





విభారే న్యూస్.మంత్రాలయం, ఫిబ్రవరి 8 : వాల్మీకుల ఎస్టీ బిల్లు ఇప్పుడే మనం సాధించుకోవాలని, ఇప్పుడు కాకపోతే మరి ఎప్పుడూ సాధించుకోలేమని రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బి లక్ష్మన్న ఆవేధన వ్యక్తం చేశారు. శనివారం నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో వాల్మీకి, బోయల సమావేశం రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బి లక్ష్మన్న ఆధ్వర్యంలో, ఆయన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు జగ్గాపురం చిన్న ఈరన్న, రాష్ట్ర నాయకులు లంకా రెడ్డి, నది చాగి మారెన్న, సర్పంచ్ తిమ్మప్ప, సర్పంచ్ శివరాములు, మాజీ సర్పంచులు జె హనుమంతు, జయన్న, శేషాద్రి, మునెప్ప, ఈ రెడ్డి, మహదేవ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాల్మీకుల ఎస్టీ బిల్లు ఇప్పుడు కాకపోతే మరి ఎప్పుడు కాదని జోష్యం చెప్పారు. 40 ఏళ్ల క్రితం సంఘాన్ని స్థాపించి సుదీర్ఘమైన పోరాటం చేశామని, 40 ఏళ్ల క్రితం నాతోపాటు సంఘాన్ని స్థాపించి పోరాటం చేసిన వారిలో అందరూ స్వర్గస్తులైనారని లక్ష్మణ ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుడు ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేశామని ప్రతి జిల్లాలలో నియోజకవర్గాలలో వాల్మీకి బోయల సభలు సమావేశాలు ఏర్పాటు చేశామని, కొన్ని నియోజకవర్గాలలో వాల్మీకి బోయల సింహ గర్జనలు ఏర్పాటు చేశామని, అప్పట్లో వాల్మీకులు వేల సంఖ్యలో తరలి వచ్చి సభలను విజయవంతం చేశారని గుర్తు చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది నాయకులు వాల్మీకి బోయల ఎస్టీ బిల్లు కొరకు ఎన్నో త్యాగాలు చేశారని వారిని కొనియాడారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు కంటే ముందు దివంగత నేత కోట్ల విజయభాస్కర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వాల్మీకి బోయల సంఘాన్ని స్థాపించి అప్పటినుంచి ఇప్పటివరకు గద్దెనెక్కిన ప్రతి ముఖ్యమంత్రిని కలిశామని ప్రతి ముఖ్యమంత్రికి వాల్మీకి బోయల స్థితిగతులను వివరించి వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించుటకు తగిన ఆవశ్యకతలను కూడా వివరించామని తెలిపారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఏ పార్టీ అధికారంలో ఉన్న ఏ ముఖ్యమంత్రి అధికారంలో ఉన్న ఆ పార్టీకి గానీ ఆ ముఖ్యమంత్రికి వాల్మీకి బోయల స్థితిగతులను వివరించి వాల్మీకి బోయల జాతి కొరకు పోరాటం చేశామని తెలిపారు. ప్రస్తుత ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు , ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి వాల్మీకి బోయల స్థితిగతుల గురించి తెలుసు నని వీరిద్దరూ కలిసి మన ప్రధానమంత్రి మోడీకి ఒక్క మాట చెబితే చాలని పార్లమెంట్లో, రాజ్యసభలో, వాల్మీకుల ఎస్టీ బిల్లు తప్పకుండా పాస్ చేయిస్తారని రాష్ట్ర వాల్మీకి బోయలకు పూర్తి నమ్మకం ఉందని అన్నారు. ఇటీవల నేను రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ తోను, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కే నాగబాబును కలిసి వాల్మీకి బోయల స్థితిగతులను వివరించి లెటర్ ప్యాడ్ లో మెమొరం ఇవ్వడం జరిగిందన్నారు. వారు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో చర్చిద్దామని మాట ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటినుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వాల్మీకులను,బోయలను చైతన్య పరచుటకు గ్రామ కమిటీలు మండల కమిటీలు తాలూకా కమిటీలు జిల్లా కమిటీలు వేసి ప్రతి వాల్మీకులకు బాధ్యత అప్పగించి పెద్ద ఎత్తున వాల్మీకి, బోయల మహాసభ ఏర్పాటు చేయుటకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో కొంతమంది వాల్మీకి బోయల యువ నాయకులు సభలు సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారని అన్ని సంఘాలను కలుపుకొని జేఏసీగా ఏర్పాటు చేసి ఐకమత్యంతో పోరాటం చేస్తే పోరాటం బలంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. తొందర్లో వారిని కలిసి అన్ని సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తామని లక్ష్మణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సభకు వాల్మీకి ముఖ్య నాయకులు వెంకటేశులు, మణికంఠ, గోపాలు, బోడి స్వామి, శ్రీరాములు, నర్సింలు, ఉరుకుందు, హనువేష్, వన్నూరి, శీను, శేఖర్,గోవిందు, చిన్న మా దేవా మరియు ఇతర నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల విజేతలకు బహుమతులు.

హోలగుందలో శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవం సందర్భంగా రెండురోజుల పా టు నిర్వహించిన తెలుగు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు శనివారం ముగిశాయి. మొదటి బహుమతి ప్యాపిలి టీం.1 విజయం సాధించారు వీరికి, వీరన్న గౌడ్, దిడ్డితిక స్వామి, హెచ్ జే పవన్ రూ. 30వేల నగదు, షీల్డ్, అందజేశారు. ద్వితీ య బహుమతి ప్యాపిలి టీం. 2 విజయం సాధించారు వీరికి రూ. 20 వేలు, మెమెంటో,బాగోడి రాముడు, పెద్ద హ్యాట మల్లయ్య అందజేశారు. తృతీయ బహుమతి అర్ధగేరి టీం విజయం సాధించిన వీరికి రూ. 10వేలు, మెమెంటో, స్పోర్ట్స్ కమిటీవారు అందజేశారు. నాలుగో బహుమతి హోళగుంద కేయంటి టీం విజయం సాధించారు. వీరికి జనసేన మండల కన్వీనర్ అశోక్ రూ. 5 వేలు, మెమెంటో అందుకే చేశారు. తదుపరి బహుమతులను ఈబిజీ రాజేంద్ర, జీరా వీరేష్, ఎస్కే గిరి, వేణు, మల్లీ, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190